


# రైల్వేలైన్ అలైన్‌మెంట్ ప్రకారం క్షేత్రస్థాయి సర్వే చేయాలి

**అమలాపురం, నవభూమి** కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ అలైన్‌మెంట్ ప్రకారం క్షేత్రస్థాయిలో సంపూర్ణ సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. సర్వేచేసే గ్రామాలు, మండలాల వారీగా డివిజన్ స్థాయిలో మ్యాపులను సిద్ధం చేయాలన్నారు. సర్వేలో భాగంగా ఏయే శాఖలకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్‌లో ఉన్న గ్యాస్ పైపులైన్లు, రహదారులు, ఇల్లు, భవనాలు వంటివి తొలగించాల్సి వస్తుందో పూర్తి నివేదికను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్‌లోని తహసీల్దార్లు, ఆర్డీవోలతో బుధవారం కలెక్టరేట్‌లో రైల్వేలైన్ అలైన్‌మెంట్ ప్రకారం ప్రాథమికంగా నిర్వహించిన తొలి సర్వే నివేదికపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ చర్చించారు. రైల్వేలైన్ ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న వాటి వివరాలను సర్వే నంబర్ల వారీగా నివేదించాలన్నారు. భవన నిర్మాణాలు ఎప్పుడు జరిగాయి, వాటి నిర్మాణ విలువ వంటి అంశాలను క్షుణ్ణంగా నివేదిక రూపొందించాలన్నారు. మరోసారి జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో చర్చించి ఆయా శాఖలకు సంబంధించిన నివేదికలు అందజేస్తామన్నారు. అమలాపురం రూరల్ మండలంలో భట్నవిల్లి, కామనగరువు, ఇమ్మిడివరప్పాడు, పేరూరు, రోళ్లపాలెం, చిందాడగరువు, అల్లవరం మండలం బోడసకుర్రు, మామిడికుదురు మండలం పెదపట్నం, నగరం, గెద్దాడ, రాజోలు మండలం శివకోడు, చింతలపల్లి, పాలగుమ్మి, బి.సావరం, కడలి, శివకోడు, మలికిపురం మండలంలో మట్టపర్రు, గుడిమెళ్లంక గ్రామాలు రైల్వేలైన్ అలైన్‌మెంట్‌లో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, ఆర్డీవోలు జి.కేశవర్ధనరెడ్డి, జేవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు. 538 హెక్టార్లలో ముంపు ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గోదావరి వరదల కారణంగా జిల్లాలో 538 హెక్టార్లలో వరి పంట ముంపు బారిన పడినట్టు కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ, ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాంప్రకాష్ సోసోడియా అమరావతి నుంచి బుధవారం వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. వరదల కారణంగా ముంపు బారిన పడిన మండలాలు, గ్రామాలు, దెబ్బతిన్న పక్కా గృహాలు, కచ్చా గృహాలు, పశువుల కొట్టాలు, పశునష్టం, పంట నష్టంపై జిల్లాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ వరి పంట 538 హెక్టార్లలో ముంపు బారిన పడిందని, 33 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, ఒక పశువుల కొట్టం దెబ్బతిందన్నారు. ఇక 1926 హెక్టార్లలో ఉద్యాన పంటలు ముంపు బారిన పడినట్టు వివరించారు. ఐదు గేదెలు, 34 గొర్రెలు, మేకలు భారీ వర్షాలకు మృతిచెందాయన్నారు. 38,148 గృహాలు ముంపునకు గురయ్యాయని ముగ్గురు ప్రాణాలు కోల్పోయినట్టు తెలిపారు. వరద సహాయక చర్యల్లో భాగంగా 35,330 కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేసినట్టు కలెక్టర్ తెలిపారు సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ఏవో కె.కాశీవిశ్వేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు పాల్గొన్నారు.కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు జిల్లాలో కౌలుదారులందరికీ రుణ అర్హత కార్డులు పారదర్శకంగా జారీ చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన, సహకార శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జీవో నంబరు 596 ప్రకారం నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా రుణ అర్హత కార్డులు జారీ చేయాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు సంబంధించి ఇ-పంట నమోదు రైత్వారీ ఈకేవైసీ నమోదు సామాజిక తనిఖీ నిర్వహణ, పీఏసీఎస్‌ల రికార్డుల కంప్యూటరైజేషన్ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. జీవోను అనుసరించి ఈ నెల 25 నాటికి రుణ అర్హత కార్డుల జాబితాల నివేదిక సమర్పించాలన్నారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ సూచనల మేరకు ఆక్వా చెరువులకు అనుమతి ఇవ్వాలన్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లో కనీసం ఐదు సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే రికార్డుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల కేంద్రాల్లో వర్షపాతం రీడింగ్ నమోదయ్యే పరికరాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 166 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల డేటా కంప్యూటరీకరణ అక్టోబరు 2 నాటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు. ఈ-పంటలో భాగంగా ఈ-ఫిష్ చెరువుల విస్తీర్ణం నమోదు కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలో ఎటువంటి ఇసుక తవ్వకాలు, ఇసుక విక్రయాలు నిర్వహించడం లేదని స్పష్టం చేశారు. అక్టోబరు 15 నుంచి పూర్తిస్థాయిలో రీచ్‌లలో ఇసుక లభిస్తుందని స్పష్టం చేశారు. పొలం పిలుస్తుంది వాల్ పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు, ఉద్యానవన అధికారి బీవీ రమణ, ఆర్డీవోలు ఎస్.సుధాసాగర్, జేవీవీ సత్యనారాయణ, జి.కేశవర్ధనరెడ్డి, ఆయా శాఖల మండల శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పెద్దమ్మగుడి పేరుతో ఆక్రమణలు

**ప్రొద్దుటూరు, నవభూమి** ప్రొద్దుటూరుమున్సిపాలిటీ స్థలాలు ఒక్కొక్కటిగా అన్యాక్రాంతం అవుతున్నాయి. మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు కొన్నేళ్లుగా కళ్లు మూసుకున్నట్టుగా వ్యవహరించడంతో అక్రమ కట్టడాలతో పాటు మున్సిపల్ స్థలాల ఆక్రమణలు పెరిగిపోయాయి. ప్రొద్దుటూరు మున్సిపల్ ఇండోర్ స్టేడియానికి సంబంధించిన కొంత స్థలంలో కొన్నేళ్ల క్రితం కొందరు కుల సంఘాలను అడ్డుపెట్టుకుని ముందుచూపుతో పెద్దమ్మ విగ్రహం పెట్టి ఆక్రమించారు. మరి కొంతకాలానికి గుడి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో గదుల నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నించారు. అప్పట్లోనే మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు గదుల నిర్మాణాన్ని అడ్డుకున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక మున్సిపల్ హైస్కూలు గ్రౌండ్‌లో తాత్కాలిక కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేశారు. కుల సంఘం నేతగా ఉన్న నాయకుడు తాను ఆక్రమించిన స్థలాన్ని నిలుపుకోవడానికి వైసీపీలో చేరాడు. వెంటనే ఆగిపోయిన గదుల నిర్మాణం పూర్తి చేశాడు. అక్కడ పూలమండీకి, టెంకాయల అంగళ్లకు, పాల వ్యాపారాలకు ఇచ్చి అద్దెలు వసూలు చేయడం మొదలెట్టాడు. మూడేళ్లుగా ఈ వ్యవహారం సాగుతోంది.కూటమి ప్రభుత్వం వచ్చాక చర్యలు వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అక్రమ కట్టడాలపై, మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో మున్సిపల్ స్థలం ఆక్రమించి నిర్మించినషెడ్లనుతొలగించాలని అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా ఆక్రమణదారులు వాటిని లెక్కచేయలేదు. అంతేకాకుండా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాడని చెప్పి లోక్‌సత్తా నాయకుడు తెల్లాకుల మనోహర్ ఇంటిపైకి వెళ్లి ఆక్రమణ దారుడు బెదిరించాడు. దీనిపై బాధితుడు మనోహర్ ఫిర్యాదు చేయడంతో టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా.. పెద్దమ్మ గుడికి పక్కన మున్సిపల్ స్థలంలో అక్రమంగా నిర్మించినషెడ్లు తొలగించాలని మున్సిపల్ అధికారులు నోటీసులు అంటించారు. అయితే మున్సిపల్ అధికారులు గుడి తొలగిస్తున్నారంటూ అక్కడే మూడు రోజులుగా కొందరు బైఠాయించి నిరసన చేపడుతున్నారు. త్వరలో ఆక్రమణలు తొలగిస్తాం రఘునాథరెడ్డి, మున్సిపల్ కమిషనర్, ప్రొద్దుటూరు మున్సిపల్ హైస్కూలుకు సంబంధించిన స్థలం ఆక్రమించి గుడి నిర్మించారు. పక్కన షెడ్లు వేసుకుని అక్రమంగా అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. ఆక్రమణలు తొలగించుకోవాలని నోటీసులు ఇచ్చాం. కానీ వారు స్పందించలేదు. ఫైనల్‌గా వాటిని తొలగించేందుకు టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆదేశాలిచ్చాం. ఆక్రమణదారులు కోర్టుకు వెళ్లారు. వారికి రెండువారాల గడువు ఇచ్చారు. త్వరలో పోలీసు ప్రొటెక్షన్ తీసుకుని గుడిపక్కన వేసిన షెడ్లు తొలగిస్తాం.



## ఎబివిపి ఆధ్వర్యంలో మహిళా సంరక్షణపై అవగాహన సదస్సు



**కోసిగి. సెప్టెంబర్19 (నవభూమి)** ప్రస్తుత కాలంలో స్త్రీల పైన జరుగుతున్నటువంటి ఆకృత్యాలను ఉద్దేశించి ఏబీవీపీ కోసిగి శాఖ గురువారం నాడు స్థానిక బాలికల ఉన్నత పాఠశాల నందు మహిళా సంరక్షణ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధానోపాధ్యాయురాలు నాగేశ్వరి దేవి ,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎర్రి స్వామి , మహిళా పోలీస్ దేవి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు సిద్ధారెడ్డి ,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి , సీనియర్ పత్రిక విలేకరి రామన్న తదితర విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు. నేడు సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టే శక్తి యువతులైన విద్యార్థినీల చేతుల్లోనే ఉంటుందన్నారు.. అనేక రకమైన కఠినచట్టాలు ఉన్నప్పటికీ కూడా దుండగులు ఎక్కడికక్కడ వారి వికృత చేష్టల వల్ల సమాజాన్ని భ్రస్టు పట్టించే కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు.ఇల్లాంటి వారిని ముందుగా గుర్తించి, శిక్షించాలని కోరారు.భారతదేశంలో స్త్రీకి ప్రత్యేకమైనటువంటి స్థానం ఉందఅని చెప్పుతూ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బాలికలకు మహిళా చట్టాల పైన అవగాహన కల్పించారు .అలాగే గుడ్ అండ్ బ్యాక్ టచ్ గురించి కూడా మహిళా పోలీస్ దేవి బాలికలకు తెలుసుకోవాలని చెప్పారు. అలాగే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మిషన్ సాహసి వంటి కార్యక్రమాలను చేపడుతూ విద్యార్థుల్లో శక్తిని నింపేందుకు నిరంతరంగా కృషి చేస్తుందని అన్నారు.ఇందులో ఏబీవీపీ కార్యకర్తలు విజయ్ భాస్కర్ నాయుడు,సోము ,లక్ష్మణ్, వినోద్, వీరేష్ పాల్గొన్నారు.

## స్వచ్ఛరహిత సేవ కార్యక్రమంలోపాల్గొన్న ప్రజా ప్రతినిధులు నాయకులు

**ఉప్పలగుప్తంమండలం(నవభూమి)** ఉప్పలగుప్తం మండలం గోపవరం గ్రామం సర్పంచ్ కుంచె బుల్లియ్య అధ్యక్షత నందు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం లో భాగం గా గ్రామం లో పలు పరిశుభ్రత ఏరియాలల ఓడిఎఫ్ అవగాహన కల్పించడం జరిగింది జడ్పీ స్కూల్ గోపవరం పాఠశాల పిల్లల ద్వారా స్వచ్ఛ భారత్ లోగో ప్రదర్శించి పరిశుభ్రత కోసం అవగాహన కల్పించి మరియు స్వఛత ర్యాలీలు మానవ హారాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అయితబత్తుల వెంకట కృష్ణారావు, పెమ్మిరెడ్డి సత్యనారాయణ , అయితా బత్తుల ఉమామహేశ్వరరావు, ఆకుల శ్రీనివాసరావు,వార్డు మెంబర్లు,టీడీపీ మరియు జనసేన నాయకులు పాల్గొని శ్రమదానం చేశారు.పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయం సిబ్బంది, హెల్త్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, జడ్పీఎస్ గోపవరం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమం నందు పాల్గొన్నారు.





### పాఠశాల, కళాశాలలో జరిగే ఘోరాలకు ప్రధాన కారకులు

# ఐటిడిఏ అధికారులే

- ఒక పక్క విద్యార్థులపై లైంగిక దాడులు మరోపక్క వెట్టి చాకిరీ చేయకపోతే గుంజీలు
- ముడుపులతో బాధ్యులని కాపాడుతూ విద్యార్థులను గాలికి వదిలేస్తున్న గిరిజన సంక్షేమశాఖ
- ఆదివాసీ సంక్షేమ పరిషత్:ఏపీ



**రంపచోడవరం నవభూమి న్యూస్ :-** గిరిజన సంక్షేమ శాఖ లోని చదువు తున్న విద్యార్థినిలకు కనీస రక్షణ కరువైందని, విద్య బుద్దులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల లైంగిక వేధింపులు చేయడం విద్య వ్యవస్థ కె సిగ్గు చేటు . అటువంటి వారిని సస్పెండ్ కాదు పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించాలి అని, అదే విదంగా కఠినంగా శిక్షించాలి అని ప్రకటన ద్వారా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్ చేశారు.అలాగే బుధవారం నాడు ఇటీవల రంపచోడవరం గురుకుల కళాశాల లో చోటు చేసుకున్న సంఘటన పై ఆదివాసీ సంక్షేమ పరిషత్ బృందాన్ని హాస్పిటల్ లో ఉన్న విద్యార్థుల వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకొని రండి అని పంపించడం జరిగింది.మా బృందానికి విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకుంటూ కళాశాల లో ప్రిన్సిపాల్ వారిని అనేక విధాలుగా హింసిస్తున్నారు అని అన్నారు. విద్యార్థులను వ్యక్తి గత పనులకు ఉపాయించుకుంటారని వినకపోతే తీవ్రంగా పనిషమెంట్ ఇస్తారు అని అన్నారు. అంతే కాకుండా విద్యార్థుల కు చెప్పకూడని వి కూడా అక్కడ నడుస్తున్నాయి అని, ఈ విషయాలు అన్ని పిఓ సార్ కి చెబుతాము అంటే పరామర్శించడానికి వచ్చిన పిఓ సార్ మమ్మల్ని తిట్టి ప్రతి చిన్న దానికి గొడవలు స్పృష్టిస్తారు, సంఘాలు, పార్టీలు కి ఎందుకు చెబుతారు మీ సమస్యలు మాకు చెప్పాలి అంటూనే మా మాటలు వినకుండా పిఓ సార్ వెళ్ళిపోయారు అని విద్యార్థులు చెప్పినట్లు ఆయన అన్నారు.విద్యార్థులను పరామర్శించిన అనంతరం తమ బృందం కళాశాల కు వెళ్లగా అక్కడ విద్యార్థులను కలవనివ్వలేదు. పిఓ దగ్గరికి వెళ్లి వినతిపత్రం ఇస్తున్న పిఓ వినతిపత్రం తీసుకోవడానికి కూడా ఇష్టపడలేదు, కష్టంగా వినతిపత్రం తీసుకున్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు పాఠశాలలను సందర్శిస్తే లోపల జరిగే బాగోతాలు బయటకు వస్తాయి అనే అధికారులు, పాఠశాల, కళాశాల యాజమాన్యం లు విద్యార్థి ప్రజా సంఘాలు కు అనుమతి ఇవ్వడం లేదు , ఇది సరి కాదు విద్యార్థి సంఘాలకు పాఠశాలలో ప్రవేశం ఉంటేనే విద్యార్థులు తమ సమస్యలు స్వేచ్ఛ గా చెప్పుకుంటారు. అవి ఉన్నత అధికారులు దృష్టిలోకి వస్తాయి లేకుంటే ఇలాంటి లైంగిక వేధింపులు, విద్యార్థులను వెట్టి చాకిరి చేయించడం విద్యార్థులను హింసించడం వంటి ఘటనలు ఆగవు అని అన్నారు. పాఠశాల, కళాశాల యాజమాన్యం తో ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు కొన్ని రకాల బంధాలు వలన ఇటువంటి ఘటనలు జరిగిన పటించుకోవడం లేదని, కాని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఐటిడిఏ నిర్లక్ష్యం పై జాతీయ ఎస్టీ కమీషన్ కి పిర్యాదు చేస్తునట్టు హెచ్చరించింది.

### బాలప్ప భూమిపై వసంతారావు చేసిన ఆరోపణల్లో

# ఎటువంటి వాస్తవం లేదు

- కోర్టులో కేసుకొట్టివేయబడినది ఎవరైనా క్రయవిక్రయాలు జరుపుకోవచ్చు
- రిజిస్టర్ ఆఫీస్‌లో ఎటువంటి రెడ్ మార్క్ లేదు



**కోసిగి. సెప్టెంబర్19(నవభూమి )** మండల కేంద్రమైన కోసిగిలోని రైల్వే గేటు సమీపంలో గల బాలప్ప తోట సర్వే నెంబర్ 443/431ఏ లో12 ఎకరాల 50 సెంట్ల భూమిపై వసంతారావు అనే వ్యక్తి చేసిన ఆరోపణల్లో ఎటువంటి నిజం లేదని ఆభూమి హక్కు దారులు సుమంతారావు కోడలు రమాదేవి మరియు రఫిక్ ఆహమ్మద్ భార్య ఫరియత్ షహన్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం వసంతారావు బాలప్ప తోట భూమిపై కొన్ని అసత్య ఆరోపణలు చేశారని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు.డాక్యుమెంటు నెంబర్ 3203/2020 లో కోసిగి సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ చేయించుకొని సర్వహక్కులు పొందినట్లు వారు తెలిపారు. వసంతారావు అనే వ్యక్తి మాకు వ్యతిరేకంగా ఆదోని కోర్టు కు వెళ్లగా ఆయన కేసును కోర్టు కొట్టివేయడం జరిగిందన్నారు.అందువల్ల మేము మా ఆస్తిపై క్రయవిక్రయాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. కోసిగి ప్రజలు వసంతారావు చేసే అసత్య ఆరోపణలు నమ్మవద్దని, ఆభూమిపై కోసిగి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎటువంటి రెడ్ మార్క్ లేదని వారు తెలిపారు.అన్ని విక్రయాలు రిజిస్ట్రేషన్ ద్వారా జరుగుతున్నాయన్నారు.కావున ఎవరైనా నిర్భయంగా ప్లాట్లు కొని రిజిస్ట్రేషన్ చేయించు కోవచ్చు నని తెలియజేశారు అసత్య ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విదంగా పోలీసులకు కూడా పిర్యాదు చేస్తామన్నారు.





## క్రీడాకారులకు క్రీడాదుస్తుల పంపిణీ




**కోసిగి. సెప్టెంబర్19 (నవభూమి )** కోసిగి మండలం,జంపాపురం గ్రామానికి చెందిన బసవేశ్వర ఫర్టిలైజర్స్ యజమాని చంద్ర జంషాపురం హైస్కూల్ పుట్బాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ చేసి తన ధాత్రుత్వాన్ని చాటుకున్నారు. ఈ సంధర్భంగా ధాత చంద్ర దాదాపు 5వేలు రూపాయల విలువైన క్రీడాదుస్తులను అందించి, విధ్యార్ధులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి, భవిష్యత్తులో మంచి ఉద్యోగాలలో స్ధిరపడాలని కొరారు.గత 10 సంవత్సరాల కాలంలో సుమారు 10 మందికి పైగా క్రీడాకారులు ఇండియన్ ఆర్మీ లోనూ మరియు పోలీస్ శాఖలలోను ఉద్యోగాలు పొందారని గుర్తు చేసుకొని వారిని అభినందించి తన సందేశాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ ఎమ్ బందేనవాజ్, వ్యాయామ ఉపాధ్యాయుడు. రామచంద్ర మరియు పాఠశాల ఉపాధ్యాయ బృంధం మరియు విద్యార్థులు చంద్ర ని అభినందించారు .


## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం (నవభూమి)** విజయవాడ టిడిపి కేంద్రం కార్యాలయం వద్ద గురువారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అమలాపురం శాసనసభ్యులు అయితబత్తుల ఆనందరావు, మర్యాద పూర్వకంగా కలిసారు చంద్రబాబు మాట్లాడుతూ వరద వచ్చే సమయంలో విజయవాడ ప్రజలకు అండగా ఉండి రాత్రి పగలు తేడా లేకుండా సేవ చేసినందుకు ఎమ్మెల్యే ఆనందరావు అభినందించారు అంతేకాకుండా అమలాపురం ప్రజలకు అందుబాటులో ఉన్నట్టు నా దగ్గర రిపోర్ట్ వచ్చింది సేవ చేసే మంచితనం నీలో ఉంది అధికారులతో ఎలా పని చేయించాలో నీకు తెలుసు అని కొనియాడారు అమలాపురం అభివృద్ధికి నేను సంపూర్ణంగా కృషి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే ఆనందరావు హామీ ఇచ్చారు

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

**అమరావతీ , సెప్టెంబర్ 19(నవభూమి):** ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నీ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం ఏపీ సచివాలయంలో ప్రత్యేకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల వరద ప్రభావిత ప్రాంతాల్లో మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతో మంది నిరాశ్రయులయ్యారు. వారికి నిత్యవసర వస్తువుల కిట్లను పూర్తి స్థాయిలో కేటాయించడానికి, బాధితులను తక్షణమే ఆదుకోవడానికి, పలు సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి మంత్రి ప్రత్యేక చొరవ చూపించారు. దీన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మంత్రి మనోహర్ ని ప్రత్యేకంగా కలిసి, శాలువా కప్పి సత్కరించి, కొండపల్లి బొమ్మను బహుకరించారు.



# రహదారి కబ్జా

**మద్దిలపాలెం, నవభూమి** రోడ్డు పక్కన నివాసాలు కలిగిన కొంతమంది అడుగో, అరడుగో ఆక్రమించుకుంటుంటారు. అయితే పిఠాపురం కాలనీలో ఒకరు ఏకంగా 120 అడుగుల పొడవు, 30 అడుగుల వెడల్పు గల రహదారినే మాయం చేసేశారు. 120 అడుగుల పొడవు, 30 అడుగుల వెడల్పు అంటే దాదాపు 600 గజాలు. ఇక్కడ ప్రస్తుతం గజం రూ.లక్షన్నర పలుకుతుంది. అంటే రూ.9 కోట్లు అన్నమాట. అయితే రోడ్డు ఆక్రమణకు గురైనా జీవీఎంసీ అధికారులు పట్టనట్టు ఊరుకున్నారు. ఈ వ్యవహారం వెనుక కోట్లాది రూపాయలు చేతులు మారినట్టు సమాచారం.జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురం కాలనీలో సాయిరాం పార్లర్ వెనుక ఈ భూదందా చోటుచేసుకుంది. ఇక్కడ ఎకరాన్నరలో (ఎల్.పి నంబర్ 40/91) పూర్వం లేఅవుట్ వేశారు. అందులో ముప్పై అడుగుల రహదారి పోను 13 ప్లాట్లు ఉన్నాయి. ఈ వుడా లేఅవుట్‌కు ఆనుకుని ఉన్న స్థలంలో గతంలో ఒక పత్రిక కార్యాలయం ఉండేది. ఆ పక్కనే కొంత స్థలం ఉంది. ముందు వైపు మద్దిలపాలెం జాతీయ రహదారి, వెనుక ఈ వుడా లేఅవుట్ రోడ్డు ఆ స్థలానికి హద్దులుగా ఉన్నాయి. అయితే ఆ స్థలంలో కొంత ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేశారు. కొనుగోలుదారులు స్థలం చదును చేస్తూ వెనుక ఉన్న వుడా లేఅవుట్ రోడ్డును కలిపేసుకున్నారు. స్థలంతో పాటు రోడ్డును ఎత్తు చేసి ప్రహరీగోడ నిర్మించేశారు. దీంతో లేఅవుట్‌లో మిగిలిన ప్లాట్ల యజమానులు



జీవీఎంసీకి ఫిర్యాదు చేశారు. అది తమ పరిధి కాదని, వుడాకు ఫిర్యాదు చేసుకోవాలని అధికారులు చెప్పారు. దాంతో వుడా అధికారులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు పరిశీలించిన వీఎంఆర్డీఏ కమిషనర్ అది లేఅవుట్ రోడ్డు స్థలమని నిర్ధారించారు. వెంటనే ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని గత నెల 28వ తేదీన జీవీఎంసీ కమిషనర్‌కు లేఖ రాశారు. ఇప్పటివరకూ వీఎంఆర్డీఏ కమిషనర్ లేఖపై జీవీఎంసీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు స్థలం కొనుగోలు చేసిన వ్యక్తి పనులు చేపట్టారు. రోడ్డును కూడా స్థలంతో పాటు ఎత్తు చేయడంతో నివాసాలకు దారి లేకుండాపోయింది. అంతేకాకుండా రోడ్డున్న ప్రాంతంలో షెడ్డు నిర్మాణం చేశారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందిస్తారో లేదో వేచిచూడాలి.దారి లేకుండా పోయింది ఎల్‌పి నంబర్ 40/91 లేఅవుట్‌లో 30 అడుగుల రోడ్డుకు ఆనుకుని ప్లాటు కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకున్నాం. ఇప్పుడు ఇంటి ముందు రోడ్డును ఖాళీ స్థలంలో కలిపేసుకుని ప్రహరీ నిర్మాణం చేశారు. రోడ్డు ఆక్రమించడం వల్ల మాకు దారి లేకుండా పోయింది. దీనిపై జీవీఎంసీ, వుడా అధికారులకు ఫిర్యాదు చేశాన్న. వుడా కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులకు లేఖరాశారు. జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు.

# కార్మికుల సంక్షేమమే ప్రధాన అజెండా

**కర్నూలు, నవభూమి** నగర పాలక సంస్థలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమమే ప్రధాన అజెండాగా నగర పాలక స్థాయి సంఘ సమావేశం నిర్వహించినట్లు మేయర్ బీవై రామయ్య తెలిపారు. బుధవారం నగర పాలక కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, సభ్యులు, అధికారులు హాజర య్యారు. ఈ సమావేశంలో 9 తీర్మానాలను సభ్యులు ఆమోదించారు. సాధా రణ నిధుల నుంచి రూ.1,67,18,000 కోట్ల నిధుల వినియోగానికి స్థాయి సంఘం ఆమోదముద్ర వేసింది. నగర పాలక కార్పొరేటర్లు, అధికారులు, రెగ్యులర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు బీమా వర్తించేలా రూ.520తో జీవిత బీమా చేయ డానికి ఆమోదం తెలిపారు. రూ.45.50 లక్షలతో కార్మికులకు దుస్తులు, నూనె, సబ్బులు సరఫరా చేయడానికి గ్రీనసిగ్నల్ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు విక్రమసింహారెడ్డి, యూనుస్‌బాషా, జుబేర్ అహ్మద్, క్రాంతికు మార్, మిద్దె చిట్టెమ్మ, ఆరోగ్య అధికారి కే. విశ్వేశ్వరరెడ్డి, ఎస్‌ఈ డి. వేణుగో పాల్, మేనేజర్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు.ప్రజాధనం వృథా.. నగర పాలక నిధులతో పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య బీమా చెల్లించాలనే ఉద్దేశంతో స్టాండింగ్ కమిటీ ఎజెండాలో పొందుపరిచారు. అయితే కార్మికులకే కాకుండా రెగ్యులర్ ఉద్యోగులకు, కార్పొరేటర్లకు కూడ ఆరోగ్య బీమా నగర పాలక సంస్థ చెల్లించేలా కమిటీ సమావేశంలో తీర్మానం చేశారు. ప్రధానంగా రెగ్యులర్ ఉద్యోగులు, అధికా రులు, కార్పొరేటర్లకు ఆరోగ్య బీమా చెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం స్టాం డింగ్ కమిటీలో వైసీపీకి చెందిన మేయర్, కార్పొరేటర్లు ఉండటంతో ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు. అధికారులు, ఉద్యోగుల మెప్పుకోసమే ప్రజాధనాన్ని వృథా చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. ప్రధానంగా నగర పాలక కార్యాలయంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు ఆరోగ్యబీమాను నగర పాలక నిధులతో చెల్లించవచ్చు. అయితే రెగ్యులర్ ఉద్యోగులకు, కార్పొరేటర్లకు చెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం వైసీపీకి చెందిన కార్పొరేటర్లు అధిక సంఖ్యలో ఉండటంతో పాటు స్టాండింగ్ కమిటీలో ఐదుగురు సభ్యులు వైసీపికి చెంది నవారే ఉన్నారు. దీంతో ఆడిందే ఆటగా..పాడిందే పాటగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.



నగర పాలక సంస్థలో రెగ్యులర్ ఉద్యోగులకు సుమారు 400 మందికి పైగా ఉంటారు. ఈ నేప థ్యంలో ఒక్కొక్కరికి రూ.520 చొప్పుల 400 మందికి రూ.2,08,000 అవు తుంది. దీంతో పాటు కార్పొరేటర్లు 51 మంది ఉన్నారు. ఒక్కొక్కరికి రూ.520 చొప్పున 51 మందికి రూ.26,520 నిధులను ఖర్చు చేస్తున్నది. నగర పాలక నిధులను ఇలా చెల్లించుకుంటూ పోతే ప్రజలకు కల్పించాల్సిన మౌలిక సౌకర్యాల మాటేమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నుల నుంచి ఉద్యోగులకు, కార్పొరేటర్లకు బీమా చెల్లించడం ఎంత వరకు సమంజసమనే విమర్శ వినిపిస్తున్నది.

## స్వచ్ఛతే సేవ అవగాహన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరు




**అమలాపురం రూరల్ (నవభూమి)** జనుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం స్వచ్ఛతే ఈ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామ సర్పంచ్ గుణాల భారతి వెంకట నరసింహారావు ఆధ్వర్యంలో మరియు ఎంపీటీసీ సభ్యులు శ్రీమతి పోలిశెట్టి శ్రీదేవి మంగతాయారు శ్రీనివాసరావు విద్యార్థులు సి ర్యాలీ నిర్వహించడం జరిగినది గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి స్వభావ్ సచ్చత సంస్కార స్వచ్ఛత అన్నా నినాదంతో విద్యార్థులు ఇచ్చే రాలే నిర్వహించడం జరిగినది సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు ఈ కార్యక్రమంలో జరుగుతున్నవి గ్రామంలో చెత్తాచెదారం పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయటం అదే విధంగా వ్యక్తిగతం మరుగుదొడ్లను నిర్మించుకోవాలని ఇంటింటికి తిరిగి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించటం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బిఎస్ అనంతలక్ష్మి గారు గ్రామ కార్యవర్గ సభ్యులు సంఘమిత్ర సంస్థ నుంచి డి బాబులు గారు జడ్పీహెచ్ఎస్ జనిపెళ్ళ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిడిఎన్వి శర్మ ఉపాధ్యాయులు శ్రీ ఆర్ వి ఎస్ శేఖర్ గారు శ్రీ వైవిబిఎన్ స్వామి గారు సచివాలయ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు విద్యార్థులు పాల్గొన్నారు

## కొండపల్లి మున్సిపాలిటీ సమస్యలపై మంత్రికి వినతి

### వినతిపత్రం సమర్పించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**అమరావతీ, సెప్టెంబర్ 19(నవభూమి):** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం అమరావతి సచివాలయంలోని ఆయన చాంబర్లో ప్రత్యేకంగా కలిశారు. కొండపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది కొరత, నిధులు మంజూరు గురించి ప్రత్యేకంగా వినతిపత్రం సమర్పించారు.సుమారు లక్ష మంది జనాభా నివసించే కొండపల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దటానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నారాయణ అతిత్వరలోనే ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముందుగా మంత్రి నారాయణ కి శాలువా కప్పి సత్కరించి, కొండపల్లి బొమ్మను బహుకరించారు.

## గొల్లవిల్లిలో ఉపాధి సామాజిక తనిఖీ




**ఉప్పలగుప్తం (నవభూమి).** ఉప్పలగుప్తం మండలం జరుగుతున్న ఉపాధి పనులపై జరుగుతున్న సామాజిక తనిఖీలలో భాగంగా గురువారం గొల్లవిల్లి పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ నిర్వహించారు.సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో గ్రామంలో జరిగిన 82 పనులకు సంబంధించి తనిఖీ నిర్వహించారు.సామాజిక తనిఖీ ని ఎస్ ఆర్ పి,బి.దాసు తనిఖీని పరిశీలించారు.2023-24 సంబంధించి చేపట్టిన ఉపాధి పనులపై ఈనెల 20 వరకు గ్రామాల్లో సామాజిక తనిఖీలు పూర్తిస్థాయిలో చేపట్టి అనంతరం మండల స్థాయిలో మండలంలోని 17 గ్రామాల్లో జరిగిన ఉపాధి పనుల పై మండల స్థాయి సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో మండల ఉపాధి అధికారి రాజమణి,పంచాయతీ వార్డు సభ్యులు పరమట సత్యనారాయణ,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చీకట్ల ఏసుబాబు గ్రామ పెద్దలు మంచెం బాలకృష్ణ జొన్నాడ చిన్ని ఉపాధి ఎపిఒ,వి.రాజమణి పంచాయతీ కార్యదర్శి పరమట సాయిబాబు, ఉపాధి టిఎ పార్వతి,ఫీల్డ్ అసిస్టెంట్ ముళ్ళ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమీక్ష



**మాడుగుల సెప్టెంబర్ 20 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో పి.ఆర్.అతిథి గృహం లో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యం లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాలుగు మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి , పూర్తి చేసిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ ఏడాది నియోజక వర్గం లో మిగిలి ఉన్న రోడ్లు , డ్రైనేజీ కాలువలు స్మశాన వాటికలు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో నియోజక వర్గం పంచాయితీ రాజ్ శాఖ, ప్రాజెక్టు ఇంజినీర్లు జనసేన నియోజక వర్గం ఇన్చార్జి రాయపు రెడ్డి కృష్ణ గ్రామ మాజీ సర్పంచ్ పుప్పాల అప్పల రాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వరద భాడితులకు తిరువూరు నాగార్జున స్కూల్ యాజమాన్యం విరాళం అందజేత



**తిరువూరు, సెప్టెంబర్19(నవభూమి):** విజయవాడ వరద భాదితుల సహాయార్ధం తిరువూరు నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయలు మరియు విద్యార్థులు కలిసి రూ. 2,55,000/- రూపాయలను ముఖ్యమంత్రి సహాయానిధికి విరాళంగా ప్రకటించారు. సంబంధిత చెక్కును రాష్ట్ర చైర్మన్ గొల్లపూడి మోహనరావు కి బుధవారం అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలోకరెస్పాండంట్ వి.నాగేశ్వర రావు,ప్రిన్సిపాల్ కె. నరసింహారావు, వైస్ ప్రిన్సిపాల్ ఆర్. సురేష్, డైరెక్టర్లు కె. శేషగిరిరావు, డి. హనుమంతరావు, టి. సూరిబాబు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధికి శ్రీనిధి టెక్నో స్కూల్ విరాళం



**తిరువూరు, సెప్టెంబర్ 19(నవభూమి):** విజయవాడ వరద బాధితులకు శ్రీనిధి టెక్నో స్కూల్ తిరువూరు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ముఖ్యమంత్రి సహాయ నిధికి రెండు లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ రెండు లక్షల రూపాయల చెక్కును అప్స రాష్ట్ర చైర్మన్ గొల్లపూడి మోహన్ రావుకు బుధవారం అందజేశారు.. ఈ కార్యక్రమంలో శ్రీనిధి టెక్నో స్కూల్ కరస్పాండెంట్ ఎం కిషోర్ బాబు , ప్రిన్సిపాల్ ఆర్ వెంకట్ నారాయణ, హయ్యర్ ఇంచార్జ్ పిడి.సునీల్, ప్రైమరీ ఇంచార్జ్ జి.పద్మ ఉపాధ్యాయులు విద్యార్థిని , విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జయంతిపురం ఎస్సీ కాలనీలో వరదనీరు తొలగింపునకు చర్యలు చేపట్టండి మండల సిపిఎం పార్టీ డిమాండ్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్19(నవభూమి):** ఇటీవల వచ్చిన వర్షాలు, వరదలు వలన మండలంలోని జయంతిపురం ఎస్సీ కాలనీలో మోకాళ్ళ లోతు నీళ్లలో బాధితులు ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఆ నీటిని తొలగింపు చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోట కృష్ణ అన్నారు. పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం వరద నీరు తొలగించి బాధితులను ఆదుకోవాలని కోరుతూ తాహసిల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోట కృష్ణ మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా వరదల వల్ల ఎస్సీ కాలనీలో వరద నీటితో ఇబ్బందులు పడుతున్నారని వరద నీటికి తోడు ఫ్యాక్టరీల నుండి వచ్చే కెమికల్ నీరు ఈ వరద నీటిలో కలవడం వల్ల బాధితులకు చర్మవ్యాధులు, జ్వరాలు, కాళ్లు పాయటం వంటివి జరుగుతున్నాయని తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన వరద నీరు తొలగింపు చర్యలు చేపట్టాలని వరదనూరు భవిష్యత్తులో రాకుండా శాశ్వత ప్రాతిపదికన చెరువుకు ఆనకట్ట కట్టాలన్నారు. బాధితులకు ఇంకా అందాల్సిన నిత్యవసర వస్తువులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జె వెంకటరావు పాల్గొన్నారు.



## ఆసుపత్రి అభివృద్ధికి రూ.40 లక్షలు మంజూరు

**మాడుగుల సెప్టెంబర్ 20 నవభూమి** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో ప్రభుత్వ ఆసుపత్రి భవనాలను గురువారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి చంద్రశేఖర్ పలు సమస్యలు గురించి అంబులెన్స్ , ఆసుపత్రి జనరేటర్ మరమత్తులు గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు మరమ్మత్తులు చేయుటకు సి.ఎస్.ఆర్ నిధుల నుంచి 40 లక్షలు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను అందుకునున్న పర్వీన్



**నెల్లూరు,సెప్టెంబర్ 19, (నవభూమి)::** ప్యూర్ స్మైల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ పర్వీన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి.. స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అందిస్తున్నట్లు స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రివార్డ్స్ నిర్వహకులు డాక్టర్ లయన్ ఆకుల్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.నిరుపేదలకు ఎంతోమందికి అండగా ఉంటూ.. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పలు స్వచ్ఛంద సేవా సంస్థలను గుర్తించి.. హైదరాబాద్ నగరంలోని కింగ్ కోటి తిలక్ రోడ్డు బొగ్గుల కుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో సెప్టెంబర్ 29వ తేదీన స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లను పలువురు ప్రముఖులచే అందించడం జరుగుతుందని స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నిర్వహకులు డాక్టర్ లయన్ ఆకుల్ రమేష్ తెలియజేశారు.అందులో భాగంగా కరోనా సమయంలో నిత్యవసర సరుకులు, కూరగాయలు,ఆహార పొట్లాలు,మాస్కులు అందజేశారని,ఎంతోమందికి నిరుపేదలకు కుట్టు మిషన్లు నేర్పించడంతోపాటు కుట్టు మిషన్లు అందించడం,దివ్యాంగులకు వీల్ చైర్,ట్రై సైకిల్ పంపిణీ చేయడం,ఎంతోమంది నిరుపేద జీవితాల్లో వెలుగులు నింపుతూ.. ఇలా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ముందుకు వెళ్తున్న ప్యూర్ స్మైల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ పర్వీన్ కు స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ను అందించడం జరుగుతుందని స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్ట్స్ నిర్వహకులు డాక్టర్ లయన్ ఆకుల రమేష్ తెలిపారు.

# తానా ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

### అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**విజయవాడ, సెప్టెంబర్ 19( నవభూమి):** తానా (%ఏవశ్రీబస్త్రబ చాంంశీఎఱఛ్‌ఱశీఅ శీట చీశీత్రీష్ట్ర చాఎవతీఱఎఛ్ఱ%) ఆధ్వర్యంలో వరద బాధితులకు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు నిత్యావసర వస్తువులను గురువారం పంపిణీ చేశారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో 480 వరద బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశారు. తానా ప్రతినిధి వల్లేపల్లి శశికాంత్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు , బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల), ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

# పంచాయతీ రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి చేస్తాం

**మండపేట, (నవభూమి):** మండపేట నియోజకవర్గంలో అన్ని పంచాయతీల్లో నాలుగేళ్లలో అన్ని రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండ పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఉండ మట్ల శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ముఖ్య అతి థిగా ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో ఎక్కువ పనులు చేపట్టడం ద్వారా అభివృద్ధి సాధ్యం అవు తుందన్నారు. 2014-19లో గృహ నిర్మాణాలు చేసిన వారికి వైసీపీ ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేదని, ఇప్పుడు టీడీపీ ప్రభు త్వం ఆ బిల్లులు విడుదల చేస్తుందన్నారు. మరో ముఖ్య అతిథి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పథకం ఉమ్మడి జిల్లా యూనిట్‌గా ఉండేదని, ఇప్పుడు కొత్త జిల్లా యూనిట్ కావడంతో కొంత నష్టపోయే అవకాశం ఉందన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**మైలవరం** మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కల్యాణ్ , బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి , మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు , మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు పాల్గొన్నారు. ఎన్డీయే 100 రోజుల పాలనపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై భేటీలో చర్చించారు.ఈ నెల 20 నుంచి 26 వరకు ఎమ్మెల్యేలు ఇంటికింటీ వెళ్లేలా కార్యాచరణ రూపొందించారు. వందరోజుల పాలన ప్రగతిని "ఇది మంచి ప్రభుత్వం"పేరుతో ప్రజల్లోకి తీసుకెళ్ళనున్నారు.

# అందరి సమష్టి కృషితోనే విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్నాం

### పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవి

### గొల్లపూడిలో 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు, నిత్యావసరాల పంపిణీ



**గొల్లపూడి, సెప్టెంబర్ 19(నవభూమి):** అందరి సమిష్టి కృషితోనే ప్రకృతి విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్నామని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో మహాత్మాగాంధీ హోల్ సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ మహేంద్రనగర్ వారి సౌజన్యంతో 200 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆయన గురువారం దుస్తులను, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు , ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ వరదల సమయంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి మహాత్మాగాంధీ హోల్ సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ తరపున దుస్తులు, నిత్యావసర వస్తువులను వితరణ గావించిన కమర్షియల్ కాంప్లెక్స్ కమీటీ సభ్యులను అభినందించారు.ఎప్పుడూ...ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా, వరదల వల్ల నష్టపోయిన బాధితులు, అన్నదాతల కుటుంబాలను కూడా ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. వరదల్లో పూర్తిగా నష్టపోయిన ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సాయం ప్రకటించారని వెల్లడించారు. గతంలో ఎన్నడూ చూడని విపత్తును ఎదుర్కొన్నామన్నారు.

# మైలవరం పట్టణంలో మెగా ఉచిత వైద్య శిబిరం

### శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



**మైలవరం, సెప్టెంబర్ 19(నవభూమి):** మైలవరం పట్టణంలోని ఎస్.వి కళ్యాణమండపంలో గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం ప్రారంభించారు.మెడ్ స్టార్ హాస్పిటల్స్ (చైతన్య కార్డియాక్ సెంటర్) వారిచే వైద్య శిబిరం నిర్వహించారు. గుండెకు సంబంధించిన ఇసిజి, 2డి ఎకో, కార్డియాలజి కన్సల్టేషన్, న్యూరాలజి కన్సల్టేషన్ పరీక్షలు ఉచితముగా నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ బి.విజయ చైతన్య తదితరులు సేవలను అందించారు.మైలవరం ప్రముఖులు, ఎస్.వి.ఎన్ లయన్ నివృతరావు గారు, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు (బాల) తదితరులు పాల్గొన్నారు..ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ వైద్య శిబిరం నిర్వాహకులు గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా) ని ప్రత్యేకంగా అభినందించారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

# శాంత కుమారికి నివాళి అర్పించిన పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప

**ఉప్పలగుప్తం-నవభూమి:** అమలాపురం నియోజకవర్గం, ఉప్పలగుప్తం మండలం, ఉప్పలగుప్తం వాస్తవ్యులు సీనియర్ టిడిపి నాయకులు మాజీ ఎంపీటీసీ పోలిశెట్టి భాస్కరావు భార్య శ్రీమతి శాంతకుమారి ఇటీవల మరణించినారు. వారి కుమారుడు శివ కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేచిల్లా జగదీశ్వరి పురుషోత్తం, మండల అధ్యక్షులు అరిగెల నానాజీ, మద్దియ్ శెట్టి సీతారాములు, పేయ్యల దుర్గారావు, రవణం మధు. రాయి పొలరాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు చిక్కం కాసు బాబు. సలాది శ్రీనివాసరావు, పిల్లా బుజ్జి,గాలిదేవర సురేష్. తదితరులు పాల్గొన్నారు



